
# అవ్వ సిగరెట్టు కాలిత్తే దూడ బీడి కాలుత్తుంది

ఇసుకమట్ల కరుణ్

మాయమ్మ మా నాయన్ని అది సెయ్యొద్దు, ఇది సెయ్యొద్దు అని పెమానం చెయ్యమనాలేగాని మా నాయన లెక్కా జమీ లేకుండా ఎన్ని పెమానాలైనా ఎవురిమీదైనా చేసేస్తుంటాడు. కాని ఏ పెమానాన్నీ నిల్బెట్టుకున్న దాఖలాల్లేవు. అందుకే మాయమ్మ కూడా తెలివిగా మాయమ్మ మీదో లేదంటే బిడ్డల్మీదో మా నాయన్చేత పెమానం చెయ్యనీదు. దేవుడి మీద మాత్తరమే పెమానం చెయ్యనిస్తాది. ఎందుకంటే మా నాయన, మా యమ్మ మీద పెమానం చేసి తప్పాడనుకోండి మాయమ్మ కేమన్నా అగుద్ది. దేవుడి మీద పెమానం చేసి తప్పాడనుకోండి, పోతే దేవుడు పోతాడు.

అయితే మా నాయన లెక్క మా నాయనకుంది లెండి. అదేంటంటే 'దేవడు ఆ మాత్తం అరదం జేస్కోలేడా' అంటూ ఒట్టుదీసి గట్టున బెట్టేస్తాడు.

ఈ మద్దెన నాయన సిగరెట్లు ఎక్కువగా కాలుస్తున్నా



డని, ఇహ నుంచి సిగరెట్లు కాల్చనని, మా నాయన్ని దేవుడి మీద ఒట్టేసి పెమానం సెయ్యమనింది మా యమ్మ. ఇంకేముందీ మా నాయన సిగరెట్లు కాల్చకపోతే నా బతుకు బజార్న బడ్డట్టే. ఒక్క స్సారిగా నా బతుకులో దరిద్దరం దాపురించినట్టే. ఎట్టాగంటే. పెతిరోజూ ఉదయం పూట బళ్లో ఒంటేలు గంట అవుతానే నేను, మమ్మూ సాయిబు అంగటికెళ్లి మా నాయన్కి అర పాకెట్టు సీజర్ సిగరెట్లు తీస్కోని నేను రెండు కమ్మరకట్లు కొనుక్కొని మా నాయన్కి ఆ సిగరెట్లు ఇచ్చి నేను కమ్మరకట్లు నములుత్తా దర్జాగా బళ్లో కెళ్లేవాడిని. మళ్లీ మద్దినేల మూడున్నర్కి ఒంటేలు గంట అయినప్పుడు మళ్లీ ఇదే ఇదంగా మా నాయన్కి సిగరెట్లిచ్చి నేను ఏదో ఒకటి కొనుక్కొనే వాడిని. మమ్మూ సాయిబు మా నాయన సిగరెట్ల లెక్క ఓ పద్దుగా నా చిరుతిండి లెక్క ఇంకో పద్దుగా రాస్కునేవాడు. ఈ విధంగా నా యాపారం పదిసిగరెట్లు నాలుగు కమ్మరకట్లుగా సాగుతండేది. (కమ్మరకట్టంటే బెల్లం పాకంతో చేసి తగరంలో చుట్టి అమ్ముతుంటారు)

మాయమ్మ ఎప్పుడు మమ్మూసాయిబు అంగట్లో ఈ పద్దుల్ని చూసిందో ఏమోగాని ఒక్కసారిగా మా నాయన ఆరోగ్గెం మీద మా యమ్మకి ఎక్కడలేని గెవనం వచ్చేసింది. ఇంకంతే మా నాయన్ని బట్కొని "నువిట్టా జిగరెట్లు గాల్చి నీ ఒళ్లు గుల్ల జేస్కుంటే, రేపు నీకేవన్నా అయితే నేనేం గావాల? మన బిడ్డ గతేం అవుతుంది? నువ్వెప్పుడైనా ఆలోచించినావా? నువ్వెట్టి బరిస్థితుల్లోనూ జిగరెట్లు మానేయ్యాల్సిందే" అంటూ రాద్ధాంతం మొదలెట్టింది. కాని అస్సల్సంగతి అది కాదని నాకు తెలుసు. అంగట్లో మాయమ్మ మా పద్దుల్ని చూసి కళ్లు తిరిగి ఈ వేషాలేస్తుందని నాకు బాగా తెలుసు. మా నాయన సిగరెట్లు మానేస్తే నేనెంత మాత్తరం మా యమ్మని చెమించలేను. ఎందుకంటే మా యమ్మ నా కడుప్మీద కొట్టినట్టే కదా.

కాని ఎట్టకేలకి మా నాయన మా యమ్మ నస పళ్లేక దేవుడి పటం ముందు "ఇహ నుంచి సిగరెట్లు తాగను" అని పెతిగ్న చేసేసినాడు పెద్ద కాంభోజిరాజు లాగ. పెమానంచేసిం తర్వాత నన్ను బిల్చి "ఒరేయ్ సిన్నోడా ఇహనుంచి నాకు సిగరెట్లు తేవద్దు" అన్జెప్పేసినాడు. అప్పటికి నాకు ఆశ చావక "మరి అంగట్లో నా పద్దు అట్టాగే వుంటుందా" అని అడిగా.

"నాకు పద్దు లేకపోతే నీకెట్టా ఉంటుందిరా, నీకూ ఉండదు" అని అన్నాడు మా నాయన. ఇంకేముంది, నేను కటిక దరిద్రుడిని అయిపొయ్యాను. ఇక నుంచి నేను మా చెర్లోపల్లి అడివిలోకెళ్లి కలెక్కాయలో, ఈతకాయలో, అత్తికాయలో, ఊటకాయలో కోస్కొని కడ్పు నింపుకోక తప్పేట్లేదు.

కాని నాకు భలేగా జర్గుతుంటుందిలెండి. ఒక దురదృష్టం ఎనక ఒక అద్దురుష్టమూ, ఒక అద్దురుష్టము ఎనక ఒక దురదృష్టమూ ఎప్పుడూ నన్నెంబడిస్తుంటాయి. ఓ రోజు సాయంకాలం నేను బడి నుంచి ఇంటికొచ్చేటప్పటికి మానాయన, మా యమ్మ మాట్లాడుకుంటుండారు. ఆళ్ల మాటల్ని బట్టి నాకేం అర్ధమయ్యిందంటే 'మా నాయన మరుసటి రోజు ఉదయం నెల్లూర్కెళ్ళుతుండాడంట.'


నాకు బస్సులో నెల్లూర్కెళ్లాలంటే భలేకుశాల-అస్సల్కి నేను పెద్దయితే బస్సుడయివోర్ని కావాలని నా అభిలాస. నేను పెద్దయి బస్సు డయివోర్ని అయి బస్సు తోల్తున్నప్పుడు, మా పెద్దయ్యోరు డబ్బారేకుల సుబ్బారావయ్యోరు బస్కెక్కినప్పుడు, నేను ఒక చేత్తో బస్సు తోల్తూ కండకటేరుతో 'మా అయ్యోరు దగ్గర డబ్బుల్తీస్కువద్దని' పెద్దగా కేకేసి చెప్పినప్పుడు, అప్పుడు మా అయ్యోరు ఆచ్చెర్రంగా నా ఎంక చూడాలని నా కోరిక.

నేను నేరుగా మా యమ్మ దగ్గర్కెళ్లి "యమ్మా, నాగ్గూడా నాయన్తోపాటు నెల్లూర్కెళ్తానె" అన్నా "నువ్వెందుకురా నెల్లూర్కి, నోర్మూస్కొని అవతల్కెళ్లు" అని మా నాయన అంతెత్తున నామీద ఎగిరిపడ్డాడు. నేనొప్పుకుంటానా, నేనేదైనా ఒకటి అనుకున్నానంటే చావో రేవో అన్నట్టు దాన్కోసం పోరాడ్తా. "నేనూడా నాయన్తోటి నెల్లూర్కెళ్తానె" అంటూ నేను ఏడ్వడం మొదలుపెట్టినా. దాంతో మా నాయన "నా కొడక, సిన్నోడివి కదా అని మురిపెంజేస్తా ఉంటే, రోజు రోజుకీ నీకు ముదిరిపోతావుంది" అంటూ నా ఈపు మీద రెండు



## కొత్త జోడి

పదిహేనేళ్ల వైవాహిక బంధం మొన్నటితో తెగిపోయింది. అనుమానాల సావాసాన్ని వద్దనుకున్నారు. ఇరువురి గతాలనూ పక్కనబెట్టి ఒక్కటైనా.. ఇప్పుడు మాత్రం ఇమడని సందర్భం విడాకులతో అంతమైంది. పేరుమోసిన క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్.. లండన్‌కు చెందిన కోటీశ్వరురాలు జెమీమాలు ఇటీవలే విడిపోయారు. సంసారంలో చోటు చేసుకున్న పొరపొచ్చాలు వారిని విడదీసాయి. గతంలో ఇమ్రాన్‌కు సిటావైట్‌తో వివాహేతర సంబంధముందని తెలిసినా బాధపడలేదుగానీ.. తన పుట్టిన రోజుకు కూడా రాలేని రాచకార్యమేముందని భావించిన జెమీమా, ఇమ్రాన్‌తో విడిపోవడమే మంచిదనుకుంది. కొత్త జోడీ దొరగ్గానే ఇమ్రాన్‌ను వదిలేసిందన్న పుకార్లూ లేకపోలేదు. ఆ అందాల రాముడెవరో కాదు... హాలీవుడ్ హీరో హ్యూగ్ గ్రాంట్. గత కొన్నేళ్లుగా ప్రచారంలో వున్న వీరి వ్యవహారం ఇమ్రాన్‌తో విడాకులతో మరింత బలపడింది. ఇమ్రాన్ బంధం నుంచి ఓ బంగారు చేప జారుకున్నట్టయింది.



బాదులు బాదినాడు. అయినా సరే నేను పట్టిన పట్టు విడవకుండా కిందపడి దొర్లాడ్తూ ఇంకా గట్టిగా ఏడ్వడం ఆరంభించినా. దాంతో మాయమ్మ ''పోన్లేయ్యా, ఆడికేమన్నా టికెట్టా, బొకెట్టా, నీ ఎన్కాలె ఎళ్లి, నీ ఎన్కాలె వచ్చేత్తాడు గదా'' అని అనింది. మా యమ్మ ఆ మాట నామీద పేమతో అన్లేదని నాకు తెలుసు. నేను మా నాయన్తోటి నెల్లూర్కెళ్లి వచ్చాననుకోండి. అప్పుడు మా యమ్మ ఓ పదిపైసలో లేకపోతే ఓ పావళానో నా చేతిలో బెట్టి ఇవరాలు అడిగిందనుకోండి. ఇంకేముంది నా నోటికి ఇరంపరం ఉండదు కదా. డబ్బుల్ని చూస్తూనే నా నోట్లో ఏదీ దాచుకోకుండా మా నాయన చేసిన చేష్టలు మొత్తం చెప్పేస్తాను. అందుకే మాయమ్మ నన్ను కూడా తీస్కెళ్లమని మా నాయన్తో చెప్పింది. అప్పుడు మా నాయన ''అది కాదే, నేను పొయ్యే పనేందో నీకు తెల్సు, ఈడేమో చెప్పిన మాట ఇనే రకంగాదు. నా వల్లగాదే నేన్తీస్కెళ్లలేను'' అని అన్నాడు. అప్పుడు మాయమ్మ ''పోన్లేయ్యా, సిన్నపిల్లోడు, ఆడెట్టా ఏడుస్తుండాడో చూడు, ఈసార్కి తీస్కెళ్లు'' అని అనింది. దాంతో మానాయన చేసేది లేక ''ఒరేయ్, ఎదవనాయాల, అక్కడకొచ్చి అది కొనియ్యి, ఇది కొనియ్యి అని అన్నావంటే చూడు, అక్కడే కుతిక మీద కాలేసి తొక్కుతా'' అన్నాడు. ''నేనేమి అడగన్లే నువ్వెట్టా చెప్పితే నేనట్టా ఇంటా'' అని నేనన్నాను.

మరుసటి రోజు ఉదయాన్నే మానాయన, నేను చెర్లోపల్లి నుంచి తల్లూరికి నడిచెళ్లి అక్కడినుంచి బస్సుపట్కోని నెల్లూర్కెళ్లాం. మద్దినేల దాకా పని మీద అటూ, ఇటూ తిరిగి మద్దినేలకి మదరాస్ బస్టాండు దగ్గరున్న మురళీకిష్ణా హోటేల్కి ఎళ్లి అక్కడ చెపాతి తిన్నాం. ఆ తర్వాత పక్కనే ఉన్న షెడ్లోకి వచ్చి నిల్చున్నాం. మా వూరికెళ్లే చిల మాన్చేన్ బస్సింకా రాలేదు. షెడ్డెనకాల చాలా అంగళ్లుండాయి. మా నాయన నన్ను అక్కడికి తీస్కెళ్లి నిల్చోబెట్టినాడు. అక్కడొక అంగట్లో భలే, భలే ఆటవస్తువులున్నాయి. వాటిల్లో పిలాస్టిక్ బస్సు బొమ్మ నా చూపును కదల్నీకుండా కట్టిపడేసింది. నాకెప్పట్నుంచో ఆడుకునేదాన్కి ఒక పిలాస్టిక్ బస్సు బొమ్మ కావాలని కోరిగ్గా వుంది. నేను మెల్లగా మా నాయన చెయ్యి పట్టుకొని లాగి ''నాయనో, ఆ బస్సుబొమ్మ కొనియ్యవా?'' అని అడిగినా. అప్పుడు మా నాయన నా ఎంక గుడ్లురిమి చూసి ''ఇందుకేరా, నిన్నెక్కడికీ తీస్కురాంది. నోర్మూస్కోని బస్సొచ్చేంతదాక ఇకడే గుట్టుగా కూర్చోనుండు'' అని కసురుకున్నాడు. నేనేం చెయ్యగలను వచ్చేటప్పుడు ఏమీ అడగనని పెమానం చేస్తినాయె. కాసేపటికి మా నాయన ''ఒరేయ్, సిన్నోడా, నువ్వు అటు, ఇటు కదుల్కుండా ఇక్కడే ఉండు నేనిప్పుడే వచ్చేస్తాను. సరేనా?'' అన్నాడు. ''ఎక్కడికెళ్తుండావు?'' అని నేనడిగినా. అప్పుడు మా నాయన ఒక వేలెత్తి చూపినాడు. అప్పుడు నేను ''నాక్కూడా వస్తుండాయి'' అన్నా ''నేను ముందెళ్లి ఎక్కడ పొయ్యాల్లో చూసొచ్చి ఆ తర్వాత నిన్ను తీస్కెళ్తాను. నేనొచ్చేంతవరకు నువ్వు అటు, ఇటు కదుల్కుండా ఇక్కడే నిల్చో, సరేనా'' అని మా నాయన ఎళ్లిపోయినాడు.

నేను కాసేపు అంగట్లోని ఆ బొమ్మలెంక చూసినా, మా నాయన ఇంకా రాలేదు. ఆ పక్క అంగట్లో వాచీలు, పెన్నులు అమ్ముతుండారు. కాసేపు ఆ అంగడి ముందు నిల్చోని వాటెంక చూసినా, మా నాయన ఇంకా రాలేదు. ఆ పక్క అంగట్లో దేముడి ఫొటోలు అమ్ముతుండారు. ఆ అంగడి ముందుకెళ్లినా. అక్కడితో షెడ్ చివర, గోడ పక్కకి వచ్చినా. దేముడి ఫొటోల్ని ఏం చూస్తూంలే అని ఎనక్కి తిర్గినా. అంతే, అక్కడ షెడ్ గోడ నాన్కుని ఒక బంకు ఉంది. ఆ బంకు పక్కనే మా నాయన ఉండాడు. ఎట్టా ఉండాడంటే నోట్లో సిగరెట్టు పెట్కోని అప్పుడే బయటికి తీసినాడు. నేను రావడం, రావడం మా నాయన్కి ఎదుర్గుండా వచ్చి రెండు చేతులు నడుం మీద ఉంచుకుని నిలబడినా. మా నాయన నన్ను చూసి ఒక్క ఛణం బిత్తరపోయి నోట్లో పొగ వదలాల, వద్దా అని సందిగ్దపడి అంతలోనే పొగని నోట్లో ఎక్కువసేపు పెట్టుకోలేక గుప్పున వదిలేసినాడు. అప్పుడు నేను ''నాయనో, నువ్వు సిగరెట్టు కాలుత్తుండావని అమ్మతో చెప్తా'' అన్నా. దానికి మా నాయన ''వద్దురా, మీ యమ్మతో చెప్పొద్దు, నీకు తినేదాన్కి ఏమన్నా కొని పెడ్తాలె'' అన్నాడు. ''నాకు తినేదాన్కి ఏమొద్దు. కొనిస్తే ఆ బస్సు బొమ్మ కొనియ్యి లేకపోతే అమ్మతో నువ్వు సిగరెట్టు కాలుత్తుండావని చెప్పేది మాత్తరం ఖాయం'' అని అన్నా. (ఆ మాటతో, ఆహాఁ, మా నాయన కళ్లల్లో ఆచ్చెర్రం కన్పడిందీ... నేను ఎమ్మెస్సీలో 'గోల్డ్మెడల్' అందుకున్నప్పుడు కూడా మా నాయన కళ్లల్లో అంత ఆచ్చెర్రం కనపళ్ల). ఇంకేం చేస్తాడు మా నాయన గమ్మున నా ఎంటొచ్చి నాకు ఆ బస్సు బొమ్మ కొనిచ్చినాడు.

అప్పటినుంచీ నా పాతరోజులు మళ్లీ నాకొచ్చినాయి. అయితే ఈసారి మాపద్దులు మమ్మూసాయిబు అంగట్లో కాదు, మా యమ్మకి తెలీకుండా ఉండేదాన్కి సెరిపి సాయిబు అంగట్లో ఆరంభమైనాయి. ఇప్పుడు నేనే మా నాయన్కి నాయనలాగుండా. నేను కంటిచూపుతోనే మా నాయన్ని కంట్రోల్లో పెట్టేత్తుండా. నాకేవి కావాలంటే మా నాయన్చేత అది కొన్పించుకుంటుండా. ఇంత సుఖిచ్చిన్నంగా నా బతుకు సాగిపోతుండాది.

నేను ముందుగానే చెప్పినా నా బతుకులో అద్దురుష్టం ఎంబడే దురదుష్టం ఎంబడిస్తుంటుందని. ఈ దురదుష్టం మా రాజన్న రూపంలో నన్ను బట్కోనింది.

మా ఇంట్లో మేము మొత్తం సంతానం ఏడుగురం. నేను ఆఖరివాడిని. నాకు ముగ్గురు అన్నలు, ముగ్గురు అక్కలు. పెద్దక్క రత్నక్కకి నా సిన్నప్పుడే పెళ్లయ్యింది. ఆ తర్వాత పుట్నోడు మా రాజన్న. మా రాజన్న ఎట్నో ముక్కి, మూల్గి పదో తర్గతికి చేరినాడు. పదో తర్గతంటే మాటలు కాదంట. బాగా తెల్వి గల్లోళ్లు మాత్తరమే ఆ పరీచ్చలు ప్యాసవుతారంట. పెతిరోజూ రాత్రుళ్లు మా యన్న ఇంకొంతమంది పదో తర్గతి చదివే మా యన్న పెండ్లు మస్తానయ్య అయ్యోరు ఇంటికెళ్లి రేతిరంతా చదివేసి తెల్లారిగట్ల ఇండ్ల కొస్తుంటారు.

మా నాయనకేమో పెతిరోజూ పెందలకడనే నిద్దరలేచి ఏసుపాదం హోటేల్కెళ్లి టీతాగి, సిగరెట్టు కాల్చి, పేపర్ చదివి ఇంటికి రావడం అలవాటు. మా నాయన్తోపాటు ఏసుపాదం హోటల్కెళ్లి, టీ తాగడం అంటే నాకు భలే ములాజ. ఇంతకు ముందైతే మా నాయన నన్ను తీస్కెళ్లేవాడు కాదు. ఇప్పుడైతే మా నాయన జుత్తు నా చేతిలో వుంది గాబట్టి నన్ను ఒద్దన్లేక ఎంటబెట్టుకెళ్తుండాడు.

ఒక రోజు ఎదాపెకారం నేను మా నాయన యేసుపాదం హోటేల్కెళ్లాము. అది సీతాకాలం కావడంతో మా నాయన నాతలకి ఒక కండువా చుట్టి, మా నాయనొక కండువాను తలకి చుట్టుకొన్నాడు. మేము ఇద్దరం టీ తాగిన తర్వాత, బయటకొచ్చి రోడ్డు పక్కన నిల్చబడి, మా నాయన సిగరెట్టు కాలుత్తూ ఆంధ్రజ్యోతి పేపర్ చదుతూంటే నేను మా నాయన పక్కనే నిల్చబడి ఉండా. ఇంతలో మా నాయన ఎనకాతల అల్లంత దూరాన మా రాజన్న వాళ్ల పెండ్లుతో వస్తూ నాకు కనబడ్డాడు. నేను మా నాయన్తో ''అడిగో రాజన్న....'' అని అనబోయి గబుక్కున ఆగిపోయాను. ఎందుకంటే మా రాజన్న నోట్లో బీడీ పెట్కోని వస్తుండాడు. మాకు దగ్గరగా వస్తూ ''ఒక్క నా కొడుకు దగ్గర అగ్గిపెట్లేదు. ఛీఛీ...'' అని అంటూ మమ్మల్ని గుర్తు పట్టకుండా నేరుగా మా నాయనగ్గరికి వచ్చి ''ఇదిగో పెద్దాయనా, నిప్పివ్వు'' అని అన్నాడు. మా నాయన, మా యన్న ఎంక చూడకుండా పేపర్ చూస్తూ సిగరెట్టుని మా యన్నకి అందించినాడు. ఆహా, అబ్బ దగ్గర సిగరెట్టు తీసుకొని కొడుకు బీడీ ఎలిగించుకునే అధుభుత దుశ్యాన్ని చూసే భాగ్గెం నాక్కలిగింది. మా యన్న బీడీ ఎలిగించుకుని ''ఇదిగో పెద్దయానా'' అంటూ మా నాయనకి సిగరెట్టును అందించినాడు. మా నాయన ఆ సిగరెట్టుని అందుకుంటున్నప్పుడు నేను మా నాయన కాలుగిల్లి ''నాయనో, రాజన్న'' అన్నా. అప్పుడు మా నాయన ఎనక్కి దిర్గి చూసినాడు. అప్పటికే మా యన్న మా నాయన్కి సిగరెట్టిచ్చేసి గుప్పు, గుప్పుమని పొగవదుల్తూ ఎళ్లిపోతుండాడు. అది చూసి మా నాయన

మా రాజన్న ఎట్నో ముక్కి, మూల్గి పదో తర్గతికి చేరినాడు. పదో తర్గతంటే మాటలు కాదంట. బాగా తెల్వి గల్లోళ్లు మాత్తరమే ఆ పరీచ్చలు ప్యాసవుతారంట. పెతిరోజూ రాత్రుళ్లు మా యన్న ఇంకొంత మంది పదో తర్గతి చదివే మా యన్న పెండ్లు మస్తానయ్య అయ్యోరు ఇంటికెళ్లి రేతిరంతా చదివేసి తెల్లారిగట్ల ఇండ్ల కొస్తుంటారు.

కాస్సేపు నిచ్చేష్టుడయిపోయి, చుట్టుపక్కల ఎవరన్నా చూసినారేమోనని అటూ, ఇటూ తిర్రి చూసినాడు. నేనుండి ''ఎవ్వరూ చూళ్లేదులే, నాయనా'' అని మా నాయన్కి ధయిర్రెం చెప్పినా. మా నాయన గమ్మున ఏమీ మాట్లాడకుండా ఏదో ఆలోచిస్తూ సిగరెట్టు కాల్చి, ఇంటికి బయల్దేరినాడు. నేను మా నాయన ఎంట భలే కుశాల, కుశాల్గా నడుస్తున్నా. ఎందుకంటే మా నాయన మా యమ్మకి ఈ ఇషయం చెప్పి, ఇద్దరూ కల్సి మా యన్నని కుంగా తంతారని నా యాశ. ఎందుకంటే మా యన్నల్లోగాని, అక్కల్లో గాని, ఎవురన్నా నా కస్సుల్పడదు. ఆ మాట కొత్తే ఈ పెపంచకంలో నా కెవుల్తోనూ పడదు.

ఇంటికొచ్చిన మా నాయన మా యమ్మకి ఏమీ చెప్పకుండా గమ్మున లోపల్కెళ్లిపోయినాడు. మా నాయన సానం చేసి, గుడ్డలేస్కొని బయటికి పోబోతున్నప్పుడు కరట్టుగా అప్పుడే మా రాజన్న చేతిలో పుస్తకాన్ని ఏలిమీద గిరగిరా తిప్పుతూ ''యమ్మా కాఫీ బెట్టవే'' అంటూ ఇంట్లో పవేశించినాడు. అంతే, మా నాయన చాచి శత్తి కొద్దీ మా యన్న చెంప మీద ఒక్కటిచ్చి మాటా మంతీ లేకుండా గమ్మున ఎళ్లిపోయినాడు. ఆ దెబ్బకి మా యన్న పక్కనే ఉన్న నులక మంచం మీద ఎగిరిపడ్డాడు. అక్కడ పొయ్యి దగ్గరున్న మాయమ్మ ఇసిత్రపోయి ''మీ నాయనెందుకురా నిన్నట్టా కొట్టాడు'' అని మా యన్నని అడిగింది. అప్పుడు మా యన్న తేర్కొని తోక తొక్కిన కోతిలాగ ''చూశావ్ కదే, కారణం చెప్పకుండా నాయన నన్నెట్టా కొట్టాడో, అస్సల్కి మీరు నన్ను కన్నారా? కక్కినారా? నేను మీకే బుట్టానా లేకపోతే ఎవురన్నా నన్ను పారేసి పోతే తెచ్చుకుని సాకుతున్నారా? ఆయన్కి, నా మీదెందుకు అంత కచ్చ? తెల్లవారులూ సదివి ఇంటికొచ్చిన కొడుక్కి చేసే మరియాద ఇదేనా? అస్సల్కి ఆయన నన్నెందుకు కొట్టాడో ఎవుర్కైనా తెల్సా?'' అని అంతెత్తున ఎగిరిపడ్డాడు. అప్పుడు నేను మాయమ్మకి, మా యన్నకి మద్దెలో కొచ్చి ''నాకు తెల్సు'' అన్నా. కాఫీ పెట్టే దానికి మా యమ్మ డేక్షా అందుకుంటూ '' ఎందుక్కొట్టాడ్రా మీ నాయన, మీ యన్నని?'' అని అడిగింది. అప్పుడు నేను మా యన్న మా నాయన్దగ్గర సిగరెట్టు తీస్కొని బీడీ ఎలిగించుకున్న ఇషయాన్ని మొత్తంగా ఏదీ దాచకుండా ఇవరంగా చెప్పినా. అంది వింటూనే మా యమ్మ చేతిలో ఉన్న కాఫీ డేక్షాని మా యన్న మీదికి ఇసిరింది. మా యన్న ఆ డేక్షాని కప్పిల్దేవ్ మల్లే క్యాచ్పట్టి దాన్ని అంతే ఇసురుగా నా మీదికి ఇసిరినాడు. అది నేరుగా వచ్చి ఫడేల్మంటూ నా తలకి తగలడంతో కళ్లముందు నచ్చత్రాలు కన్పడుతుండగా కిందపడ్డాను. అప్పుడు నేనెంత పెద్ద తప్పు చేశానో, మా నాయన మా యమ్మకి ఇషయం ఎందకు చెప్పలేదో అరదం అయ్యింది. మా యమ్మ చేత మా యన్నని తన్నించాలన్న యావతో నా ఆదాయాన్కి నేనే గంటికొట్టుకున్నట్టయ్యింది. మా నాయన సిగరెట్టు కాలుస్తున్నాడన్న ఇషయం నా నోట్తో నేనే మా యమ్మకి చెప్పేసినాను. అయిపొయ్యింది, అంతా అయిపొయ్యింది. మళ్లీ నా జీవితంలో దరిద్దరం దాపురిస్తుంది.

ఆ సాయంతరం మా నాయన ఇంట్లో కొస్తానే మా యమ్మ పొయ్యి దగ్గర నుంచి సణగడం ఆరంభించింది. 'సగరెట్లు, బీడీలు కాలిత్తే ఊపిరితిత్తులు కాలిపోతాయంట. చాలామంది ఇట్టాంటి ఎదవపన్లు చేసి సంకనాకి పోయినారంట. తల్లితండ్రుల నడ్క బాగుంటే బిడ్డలు కూడా సక్కరంగా ఉంటారంట. ఆవు చేలో మేత్తే, దూడగట్టున మేత్తుందా?' అంటూ ఓ సామెతె కూడా చెప్పింది.

ఆవు చేలో మేత్తుంటే దూడ గట్టున మేయడం నేనెప్పుడూ చూళ్లేదు, ఆ సంగతి నాకు తెలీదు గానీ, 'ఆవు సిగరెట్టు కాలిత్తే, దూడ బీడీ కాలుత్తుంది' అని మాత్తరం నాకు తెలుసు.

ఆవు చేలో మేత్తుంటే దూడ గట్టున మేయడం నేనెప్పుడూ చూళ్లేదు, ఆ సంగతి నాకు తెలీదు గానీ, ' ఆవు సిగరెట్టు కాలిత్తే, దూడ బీడీ కాలుత్తుంది' అని మాత్తరం నాకు తెలుసు.

ఆ తర్వాత కొంతకాలానికి మా యమ్మ చెప్పిన మాటల్లో సత్తెం ఉందని నాకు బోధపడింది. నేను హైస్కూలు చదువుతున్నప్పుడు మా బళ్లో ఎ. ఎస్.పి.పెసాద్ అనే లెక్కలయ్యోరు ఉండేవాడు. ఆయన లెక్కల్జెప్తే లెక్కలంటే ఇంత తేలిగ్గా ఉంటాయా? అని అనిపించాల. అంతబాగా చెప్పేవాడు. ఆయన సిగరెట్లు కూడా అంతబాగా కాల్చేవాడు. ఈ అయ్యోరు నాయన కూడా అయ్యోరేనంట. ఆయన కూడా ఇదే ఇదంగా సిగరెట్టు కాల్చేవాడంట. నేను కాలేజీకి వచ్చింతర్వాత మా ఎ.ఎస్.పి.పెసాదయ్యోర్కి ఆరోగ్గెం బాగాలేక హాస్పిటల్లో చేర్చారని తెల్సింది. ఆ తర్వాత కొంత కాలాన్కి ఆయనింక బతకడని హాస్పిటలోళ్లు ఆయన్ని ఇంటికి పంపించేశారని తెల్సి, ఆయన్ని చూద్దామని నేను మా ఫ్రెండ్స్తో కలిసి ఆయనింటికి వెళ్లాను. అక్కడ మంచంలో ఆరడుగుల ఎత్తు, అందగాడైన మా ఎ.ఎస్.పి.పెసాదయ్యోరు బదులుగా అస్థి పంజరానికి తోలు కప్పినట్టున్న ఓ ఆకారం కనపడింది. మాకు తెలీకుండానే మా కళ్లల్లోంచి నీళ్లు కారాయి. అప్పుడు ఆయన చేతులతో సైగలు చేసి మాకు ఓ విషయం చెప్పాడు. అదేంటంటే ''ఒంటరిగా ఉన్నప్పుడు సిగరెట్టు కాల్చాలన్పిస్తుంది. దయచేసి సిగరెట్లు కాల్చొద్దు. నన్ను చూసి బుద్ధి తెచ్చుకోండి'' అంటూ చివరాఖల్లో కూడా మా అయ్యోరు మాకు బుద్ధి మాటలు చెప్పి చచ్చిపోయినాడు.

# అంకురం

తెలుసా?!
కాల గమనంలో కనుమరుగై
నర్మ గర్భంగా గోచరించే భవితకు
గుండె ఉంది, అది హృదయం కాదు
మేధ ఉంది, దానికి మనసు లేదు
అది ఒక బీత్ హోవెన్ మెలడీ
అంతేకాదు అది ఒక గ్రీకు ట్రాజెడీ

విరుల విరించి విరచిత విజ్ఞాన సౌధాలను
ముద్దాడే
కొమ్మరెమ్మల ప్రస్థానంలో
భానుప్రభల జిలుగు వెలుగు నీది
సుమగాత్రి ధాత్రి వైచిత్రి పసుపున పరిఢవిల్లే
ఆశయమూలాల ఆవిర్భావంలో
మొక్కవోని రక్షదీక్షామహోయానం నీది
హృదయ గానం నీది

ప్రణవాంకురం....
ఆశలపల్లకి పై జనం గుండె గుడిలో గూడుకై
కలల వరవడిలో
ఊహల ఉరవడిలో విహారం
ప్రణవనాద సంజనిత సమాహారం
గురుఃబ్రహ్మ

ప్రణయాంకురం...
చిరునవ్వు ఆచూకీ తెలియని అధరం
స్పందన చవిచూడని హృదయం
మాట వినని మనస్సు
ప్రణయ స్వన నిశ్శబ్ద ఉషస్సు
గురుః విష్ణు

ప్రళయాంకురం...
ఎగసే బడబాగ్నిని దాచిన నిశ్చల సముద్రం
గుండె కుదుళ్ళను కుదిపే కన్నీటి సంద్రం
పెల్లుబుకుతుందని
వెల్లు వెత్తుతుందని తెలియని లాస్యం
ప్రళయకాల సమాగమ రహస్యము
గురు దేవో మహేశ్వరా

ప్రణవం ప్రణయాంకురమైతే
ప్రణయం ప్రళయార్ణవమయితే
ఇలలో కలలో ఆశల బడిలో
మదిలో ఎదలో అమృతమయ గుడిలో
సుడిలో జడిలో అమాయక ఒడిలో
అందమైన ఊహ క్షణభంగురం
ఆశనిరాశల సంకుల సమరం
అదే మొగ్గ తొడిగిన ప్రేమాంకురం

– రాఘవరాజు